ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 25.12.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు లక్నోలో రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను ప్రారంభిస్తారు.

2. సంసద్ ఖేల్ మహోత్సవ్ దేశానికి వేలాది మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను అందిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు క్రిస్మస్ పండగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. కర్ణాటక లోని చిత్రదుర్గలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 10 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు.

-----------------------------------

**PM LUCKNOW**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు లక్నోలో పర్యటిస్తారు. మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు రాష్ట్ర ప్రేరణ స్థల్‌ను ప్రారంభించి ప్రసంగిస్తారు. స్వతంత్ర భారతదేశంలోని మహనీయుల జీవితం, వారి ఆదర్శాలు వారసత్వాన్ని గౌరవించాలనే నరేంద్రమోదీ దార్శనికతకు రాష్ట్ర ప్రేరణ స్థల్ నిదర్శనంగా నిలుస్తుంది. 65 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 230 కోట్ల రూపాలయ వ్యయంతో ఈ ప్రేరణ స్థల్ నిర్మించారు. ఈ సముదాయంలో డాక్టర్

శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిల 65 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాలు ఉన్నాయి. ప్రజా జీవితానికి వారు చేసిన విశిష్ట సేవలకు ప్రతీకగా నిలుస్తాయి. ఇందులో సుమారు 98 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, కమలం ఆకారంలో అత్యాధునిక మ్యూజియం రూపొందించారు.

**NSD**

------------------------------

**PM-SANSAD KHEL MAHOTSAV**

సంసద్ ఖేల్ మహోత్సవ్ దేశానికి వేలాది మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను అందిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంసద్ ఖేల్ మహోత్సవ్ ను ఉద్దేశించి ప్రధానమంత్రి మాట్లాడుతూ... సంసద్ ఖేల్ మహోత్సవ్ గుర్తింపు సాధిస్తూ, గణనీయమైన పురోగతిని సాధించిందని మోదీ చెప్పారు.

**బైట్ ... ఖేల్ మహోత్సవ్**

యువత అభివృద్ధితో జాతి నిర్మాణానికి క్రీడా ఉత్సవం కీలక పాత్ర పోషిస్తుందని మోదీ అన్నారు. ఈ క్రీడలతో గెలుపు, ఓటములకు అతీతంగా క్రీడాకారులు అలవర్చుకునే నిజాయితీ ఆట తీరు లక్షణాలు, క్రమశిక్షణ, సమర్ధవంతమైన యువత అభివృద్ధికి దోహదపడతాయని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ ... యువత**

**NSD**

------------------------------

**NADDA- HEALTH OUTCOMES FORUM**

దేశంలో మలేరియా కేసులు 80 శాతానికి పైగా, మరణాలు 78 శాతం తగ్గుముఖం పట్టాయని, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 'అడ్వాన్సింగ్ పబ్లిక్ హెల్త్ అవుట్‌కమ్స్ ఫోరమ్ 2025'లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 30 వేలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరాలు జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల ధృవీకరణను పొందాయని నడ్డా తెలిపారు. ప్రతి రెండు వేల జనాభాకు ఒక

ఏఏఎంను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఇది ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ బలోపేతానికి ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. క్షయవ్యాధి గురించి ప్రస్తావిస్తూ... దేశం టీబీ కేసుల సంఖ్యలో 21 శాతం తగ్గుదల సాధించిందని చెప్పారు. మాతా శిశు ఆరోగ్య ఫలితాలలో గణనీయమైన పురోగతిని కూడా ప్రస్తావించారు.

**NSD**

------------------------------

**CHRISTMAS**

ప్రపంచ వ్యాప్తంగా ఈరోజు క్రిస్మస్ పండగను జరుపుకుంటున్నారు. ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఈరోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఇళ్లల్లో క్రిస్మస్ చెట్లను, రంగురంగుల కాగితాలతో అలంకరించి బహుమతులను ఇచ్చిపుచ్చుకుంటారు. కాగా, ఈ ఏడాది మేలో ఎన్నికైన అనంతరం తొలిసారిగా పోప్ లియో XIV క్రిస్మస్ వేడుకలకు అధ్యక్షత వహిస్తారు.

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ ప్రేమ, కరుణ సందేశాన్ని తెలియజేస్తుందని రాష్ట్రపతి ఒక సందేశంలో పేర్కొన్నారు. మానవాళి సంక్షేమం కోసం యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని క్రిస్మస్ గుర్తు చేస్తుందని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సమానత్వం, సేవ విలువలను మరింత పెంపొందించేందుకు, ప్రజలకు స్ఫూర్తిని అందిస్తుందని  ముర్ము అన్నారు.

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కూడా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సమాజంలో బంధాలను పెంపొందిస్తాయని, శాశ్వత శాంతిని నెలకొల్పేందుకు ప్రోత్సహిస్తాయని తన సందేశంలో పేర్కొన్నారు.

క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రిస్మస్ వేడుక శాంతి, కరుణ, ప్రేమ, ఆనందం కలిగించాలని ఆకాంక్షిస్తున్నట్లు సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

------------------------------
**PM CHRISTMAS**
న్యూఢిల్లీలోని Cathedral Church లో ఈ ఉదయం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యారు. ఈ సేవ ప్రేమ, శాంతి, కరుణ, సందేశాన్ని అందించిందని సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు.

**NSD**

------------------------------
**TRIBUTES-SADAIV ATAL**
మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బీహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని సమాధి సదైవ్ అటల్ వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, బిజెపి జాతీయ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా, అనేక కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు కూడా మాజీ ప్రధానమంత్రికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**NSD**

------------------------------
**VP-ATAL**
అటల్ బీహారి వాజ్ పాయ్ గొప్ప రాజనీతిజ్ఞుడని, వాజ్ పాయ్ ఆలోచనలు, సందేశాలు జాతి నిర్మాణానికి స్ఫూర్తిని అందించాయని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

------------------------------
**PM - VAJPAYEE**
మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బీహారి వాజ్ పాయ్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళి అర్పించారు. అటల్ బీహారి వాజ్ పాయ్ తన పూర్తి జీవితాన్ని సుపరిపాలన, జాతి నిర్మాణం కోసం అంకితం చేశారని సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు. అటల్ బీహారి వాజ్ పాయ్ వ్యక్తిత్వం, కృషి, నాయకత్వం దేశ

సర్వతోముఖాభివృద్ధికి మార్గదర్శక వెలుగును అందిస్తుందని మోదీ చెప్పారు.

**NSD**

------------------------------

**REV. ATAL SMRITI NYAS SOCIETY**

న్యూఢిల్లీలోని అటల్ స్మృతి న్యాస్ సొసైటీ అధ్యక్షుడిగా మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఎన్నికయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఇతర సభ్యులతో సంప్రదించి అటల్ స్మృతి న్యాస్ సొసైటీ వ్యవస్థాపకులు రాం బహదూర్ రాయ్ వెంకయ్యనాయుడు పేరును ప్రతిపాదించారు. వెంకయ్య నాయుడు అధికారిక నివాసంలో జరిగిన సమావేశంలో ఇటీవల మరణించిన విజయ్ కుమార్ మల్హోత్ర స్థానంలో అటల్ స్మృతి న్యాస్ సొసైటీ వెంకయ్యనాయుడును అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కాగా, న్యాస్ వ్యవహారాలు నిర్వహించేందుకు వెంకయ్యనాయుడు పాలక మండలి, కార్యనిర్వాహక సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**NSD**

------------------------------

**CENTRE ARAVALLI**

ఆరావళి పర్వత శ్రేణుల్లో కొత్త మైనింగ్ లీజులను మంజూరు చేయడాన్ని పూర్తిగా నిషేధించాలని కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ నుండి గుజరాత్ వరకు విస్తరించి ఉన్న ఆరావళి శ్రేణిని అక్రమ మైనింగ్ నుండి రక్షించడమే లక్ష్యంగా ఈ ఆదేశాలిచ్చినట్లు కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ తెలిపింది. మొత్తం ఆరావళిలో మైనింగ్ నిషేధించాల్సిన అదనపు ప్రాంతాలు, మండలాలను గుర్తించాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్, ICFREని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. ఇప్పటికే పనిచేస్తున్న గనుల కోసం, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని పర్యావరణ రక్షణలను ఖచ్చితంగా పాటించాలని, సుప్రీంకోర్టు ఆదేశానికి అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని కేంద్రం ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన మైనింగ్ పద్ధతులకు కట్టుబడి ఉండేలా చూడటానికి, ప్రస్తుతం కొనసాగుతున్న మైనింగ్ కార్యకలాపాలను అదనపు పరిమితులతో

కఠినంగా నియంత్రించాలని, ఆ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**PM - MALVIYA**

భారతరత్న పండిట్ మదన్ మోహన్ మాలవీయ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండిట్ మదన్ మోహన్ మాలవీయ తన జీవితాన్ని మాతృ భూమి సేవకు అంకితం చేశారని సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు. సామాజిక సంస్కరణల నుండి జాతీయ చైతన్యాన్ని మేలుకొల్పడంలో, బానిసత్వపు సంకెళ్లను బద్దలు కొట్టడంలో మదన్ మోహన్ మాలవీయ కీలక పాత్ర పోషించారని ప్రధానమంత్రి అన్నారు. దేశ విద్యా రంగానికి పండిట్ మదన్ మోహన్ మాలవీయ చేసిన ఎనలేని కృషి ఎప్పటికీ మరిచి పోలేమని మోదీ చెప్పారు.

**NSD**

------------------------------

**KARNATAKA BUS FIRE INCIDENT**

కర్ణాటక లోని చిత్రదుర్గలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ప్రార్థించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 50 వేల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రధానమంత్రి ప్రకటించారు. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాలో ఈ తెల్లవారుజామున ఒక ప్రైవేట్ స్లీపర్ బస్సు లారీని ఢీకొనడంతో మంటలు చెలరేగిన ప్రమాదంలో 10 మందికి పైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు.

**NSD**

------------------------------

**BADMINTON - NATIONAL CHAMPIONSHIPS**

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో జరిగిన 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలో ప్రముఖ షెట్లర్లు ఉన్నతి హుడా, తన్వీ శర్మ, రౌనక్ చౌహాన్, సంస్కార్ సరస్వత్ విజయం సాధించారు.

**NSD**

------------------------------

**SJ MP I**

**25.12.25**

**REV. ATAL SMRITI NYAS SOCIETY**

Former Vice President M Venkaiah Naidu was elected as the president of the Atal Smriti Nyas Society in New Delhi. Ram Bahadur Rai, a founding member of the Atal Smriti Nyas Society, proposed Mr Naidu's name for the position in consultation with other members, including Prime Minister Narendra Modi. At a meeting held at the official residence of M Venkaiah Naidu, Atal Smriti Nyas Society elected him as the president of the Society in the place of Vijay Kumar Malhotra who passed away recently. It was also decided that Mr Naidu, as the President, will consult the others and constitute the members of the Governing body, and Executive Committee to manage affairs of the Nyas.

**<><>Aditya/Suparna/2114 hrs**

**SJ::ANJALI MP-I 25.12.2025**

**PM - VAJPAYEE**

Prime Minister Narendra Modi today paid tributes to former Prime Minister Bharat Ratna Atal Bihari Vajpayee on his birth anniversary. In a social media post, Mr Modi said, Atal Bihari Vajpayee dedicated his entire life to good governance and nation-building. The Prime Minister said, Atal Bihari Vajpayee will always be remembered as a powerful orator and a great poet. He said, Atal Bihari Vajpayee's personality, work, and leadership will continue to be a guiding light for the nation's all-round development.

**ANUPAM**

MISHRA/0810

**SJ::ABHISHEK DP-I 25.12.2025**

**TRIBUTES-SADAIV ATAL**

President Droupadi Murmu, Vice President C P Radhakrishnan, Prime Minister Narendra Modi today paid floral tributes to former Prime Minister Atal Bihari Vajpayee on his birth anniversary at his samadhi Sadaiv Atal in the National Capital today.

Former Vice President M Venkaiah Naidu, Lok Sabha Speaker Om Birla, BJP National President and Union Minister Jagat Prakash Nadda, BJP National Working President Nitin Nabin, Delhi Chief Minister Rekha Gupta, several Union Ministers, Members of Parliament, MLAs also paid floral tributes to the late Prime Minister.

**ANUPAM MISHRA/0941 HRS**

**SJ::ANJALI DP-I 25.12.2025**

**PM - MALVIYA**

Prime Minister Narendra Modi today paid tributes to Bharat Ratna Mahamana Pandit Madan Mohan Malaviya on his birth anniversary. In a social media post, Mr Modi said, Pandit Madan Mohan Malaviya dedicated his life in the service of the motherland. The Prime Minister said, Mahamana Pandit Madan Mohan Malaviya played a crucial role in awakening national consciousness along with social reforms to break the chains of slavery. Mr Modi said, Pandit Madan Mohan Malaviya's incomparable contribution to the country's education sector can never be forgotten.

**ANUPAM MISHRA/0804**

**SJ DP-II 25.12.2025**

**BADMINTON - NATIONAL CHAMPIONSHIPS**

In the 87th Senior National Badminton Championships, star shuttlers Unnati Hooda, Tanvi Sharma, Rounak Chauhan and Sanskar Saraswat registered convincing wins to advance in the tournament in Vijayawada, Andhra Pradesh yesterday. Top seed Unnati defeated wildcard entrant Akanksha Matte 21-8, 21-18, Tanvi began her campaign with a 21-10, 21-14 win over Shaina Manimuthu. In Men's Singles category, Guwahati Masters Super 100 champion Sanskar began his campaign dominant 21-11,

21-13 win over Shikhar Rallan.

**CHIRAG/PTI/1001 HRS**

**NEELAM DP-I 25.12.2025**
**VP-ATAL**

Vice President CP Radhakrishnan today paid tribute to Bharat Ratna Atal Bihari Vajpayee on his birth anniversary. In a social media post, the Vice President said that Atal Bihari Vajpayee was a statesman whose words inspired the nation and shaped its destiny. Mr Radhakrishnan further said that he believed in dialogue, dignity, dedication and values that continue to guide India on the path of progress and harmony.

**SHIVANG/ 1045 HRS**

**NEELAM DP-I 25.12.2025**

**PREZ VP- CHRISTMAS**

President Droupadi Murmu and Vice President C.P. Radhakrishnan have extended their greetings to all the citizens on the occasion of Christmas today. In a social media post, President Murmu said that the festival reminds of the sacrifice made by Lord Jesus Christ for the welfare of humanity. She said that Christmas inspires the people to strengthen the values of peace, harmony, equality and service in the society. The President further called to resolve to follow the path shown by Jesus Christ and work towards building a society that promotes kindness and mutual harmony.

Vice President C. P. Radhakrishnan also extended his Christmas greetings to the people. He said that the message of Christ inspires people to build stronger and more caring communities. The Vice President added that the teachings of Jesus Christ strengthen social bonds and promote lasting peace in society.

**<><>SAUMYA/1050 HRS**

**NEELAM::CR DP-I 25.12.2025**
**PM CHRISTMAS**

Prime Minister Narendra Modi today attended the Christmas morning

service at the Cathedral Church of the Redemption in Delhi. In a social media post, Mr Modi said, the service reflected the timeless message of love, peace and compassion. He hoped that the spirit of Christmas will inspire harmony and goodwill in the society.

**ANUPAM MISHRA/1051**

**NEELAM DP-I 25.12.2025**

**PM-SANSAD KHEL MAHOTSAV**

Prime Minister Narendra Modi has said that Sansad Khel Mahotsav is providing the country with thousands of talented athletes. Addressing Sansad Khel Mahotsav through video conferencing today, Mr Modi said, the scale of the Sansad Khel Mahotsav has grown significantly and also its impact. He said, the sports festival is becoming a strong pillar with the mantra of nation-building through youth development. The Prime Minister said, beyond winning and losing, the sportsmanship and spirit of fair play that the athletes learn through these games contribute to the development of capable and disciplined youth. He said, these capable and disciplined youth build the future of the nation.

**<><>ANUPAM/1158**

Prime Minister Narendra Modi will visit Lucknow, today on the occasion of 101st birth anniversary of former Prime Minister Bharat Ratna Atal Bihari Vajpayee. At around 2:30 PM, the Prime Minister will inaugurate Rashtra Prerna Sthal and also address a public gathering on the occasion. Driven by the vision of Prime Minister Narendra Modi to honour the legacy of luminaries of independent India, Rashtra Prerna Sthal will serve a tribute to the life, ideals, and enduring legacy of one of India’s most revered statesmen, whose leadership left a profound impact on the nation’s democratic, political, and developmental journey.

**<><><>**

President Droupadi Murmu and Prime Minister Narendra Modi has expressed grief on the loss of lives due to a tragic bus fire incident in Chitradurga, Karnataka. In a social media post, the President expressed heartfelt condolences to the bereaved families. She prayed for the speedy recovery of the injured.

Prime Minister Modi also expressed condolences to those who have lost their loved ones. The Prime Minister announced an ex-gratia of two

lakh rupees from Prime Minister's National Relief Fund will be given to the next of kin of each deceased. He said, the injured will be given 50 thousand rupees.

Over ten people feared dead and several injured after a private bus caught fire after colliding with a lorry in Karnataka’s Chitradurga district early this morning.

**<><><>**